క్లుప్తంగా

హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం



హెడ్ కానిస్టేబుల్ భాస్కరరావును సన్మానిస్తున్న, ఎస్‌ఐ నాళం శ్రీనివాసరావు సిబ్బంది

పాలకోడేరు: పాలకోడేరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ భాస్కరరావు భీమవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ భాస్కరరావును పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు, ఇతర పోలీసు సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివారావు మాట్లాడుతూ భాస్కర రావు విధి నిర్వహణలో సమర్థవంతంగా పని చేశారని గుర్తు చేసుకున్నారు.

ఏఐఎస్ఎఫ్ శిక్షణా తరగతులు విజయవంతం చేయాలి



భీమవరంలో ఏఐఎస్ఎఫ్ కోస్తాంధ్ర శిక్షణా తరగతుల సందర్భంగా తోరణాలు కడుతున్న దృశ్యం

సాక్షి, భీమవరం: ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఈనెల 28 నుంచి మూడు రోజులపాటు నిర్వహించే ఏఐఎస్ఎఫ్ కోస్తాంధ్ర విద్యా, వైజ్ఞానిక, రాజకీయ, సైద్ధాంతిక శిక్షణా తరగతులను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రారంభిస్తారని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు చెప్పారు. శిక్షణాతరగతుల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని పలు కూడళ్లలో ఏఐఎస్ఎఫ్ తోరణాలు, జెండాలతో అలంకరించారు. శిక్షణా తరగతుల్లో కోస్తా ప్రాంతానికి చెందిన 12 జిల్లాల నుంచి 150 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని భీమారావు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు, భీమవరం పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు, మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, ఏఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

సేవల్లో అగ్రగామి లయన్స్



లయన్స్ క్లబ్ గోల్డెన్ జుబ్లీ ఆసుపత్రి భవనాన్ని ఆవిష్కరించిన లయన్స్ మాజీ అంతర్జాతీయ డైరెక్టర్ విజయ కుమార్ రాజు

ఆకివీడు: సేవారంగంలో లయన్స్ అంతర్జాతీయంగా అగ్రగామిగానే కొనసాగుతోందని అంతర్జాతీయ లయన్స్ మాజీ డైరెక్టర్ వి.విజయ్‌కుమార్ చెప్పారు. ఆకివీడు లయన్స్‌క్లబ్ గోల్డెన్ జుబ్లీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ ఆసుపత్రి వద్ద ఆసుపత్రి నూతన భవనాన్ని, కార్యాలయ భవనాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాశ్వత కార్యక్రమాలతో ఆకివీడు క్లబ్ సేవల్లో ముందంజలో ఉందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాజీ గవర్నర్‌లను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎంవీ.సూర్యనారాయణరాజు, ఆర్వీ.ఎస్.సూర్యనారాయణరాజు, సీహెచ్.కృష్ణంరాజు, పీవీ.మురళీకృష్ణంరాజు, గుర్రం శ్రీనివాసరావు, నెల్లి సతీష్, సేరెళ్ల అయ్యప్ప విజయ్, అహ్మద్, పలు క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు



విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందచేస్తున్న, ఎస్పీ రవిప్రకాష్

సాక్షి, భీమవరం: విద్యలో రాణించి ప్రతిభావంతులు కావాలని ఎస్పీ యు.రవిప్రకాష్ తెలిపారు. జిల్లా పోలీస్ యూనిట్ సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ చూపిన పోలీస్ సిబ్బంది పిల్లలకు శుక్రవారం ఆయన చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి పోలీస్ వెల్ఫేర్ ద్వారా సాయం అందచేస్తామని తెలిపారు. సుమారు 29 మంది విద్యార్థులకు రూ.2 వేల చొప్పున నగదు బహుమతి, ప్రశంసా పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ.వి. సుబ్బరాజు, సెబ్ ఎస్పీ రవికుమార్, డీఎస్పీ శ్రీనాథ్, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, వెంకట్రావు, శ్రీకాంత్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

దుర్గమ్మకు సలిమార మహోత్సవం

పెనుమంట్ర: స్థానిక శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి గ్రామస్తులు సలిమార మహోత్సవం నిర్వహించారు. పెనుమంట్ర యూత్‌లైన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ శ్రేయస్సు కోరుతూ అమ్మవారికి మధ్యాహ్నం చలిమిడి,పానకాలు ప్రతీ ఇంటి నుంచి కావిడితో తీసుకువెళ్లి సమర్పించారు.

సంక్షేమ పాలనకు వారధులు వలంటీర్లు



రైతులకు అందజేసిన ట్రాక్టర్‌పై కూర్చుని నడుపుతున్న, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: గ్రామ వలంటీర్ వ్యవస్థ అత్యద్భుతమని ప్రజలంతా పేర్కొనడం ఆనందాన్నిస్తుందని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. వీరవాసరం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ వలంటీర్ల సత్కార సన్మాన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అంతా బాసటగా నిలవాలి అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ,గ్రామ వలంటీర్ వ్యవస్థను ప్రజల ముందుకు తీసుకువచ్చి దేశం మొత్తంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ద్వారా సాధ్యమవుతుందని హర్షం వ్యక్తం చేశారు. వీరవాసరం మండలంలోని గ్రామ వలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవ మిత్రలకు రూ.48,23,000 నగదు జమ చేశారన్నారు. అవార్డులు పొందిన గ్రామ వలంటీర్లను ఘనంగా సత్కరించారు. అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ అందజేసిన ట్రాక్టర్‌ను రైతులకు అందజేశారు. ట్రాక్టర్ డ్రైవర్ సీట్ లో కూర్చుని ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశారు. రైతులకు నిజంగా అండగా ఉండే ప్రభుత్వం ఒక వైఎస్సార్‌సీపీ మాత్రమేనని పేర్కొన్నారు. బొబ్బనపల్లి గ్రామంలో 18 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థల పట్టాలను అందజేశారు. వీరవాసరం తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా మరమ్మతులు చేసిన కార్యాలయ భవనం, గదులను ప్రత్యేకంగా సందర్శించి తహసీల్దార్ సుందర్రాజును అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గ నాగమల్లేశ్వరరావు, గూడూరు ఓంకారం, తహసీల్దార్ మేడిది సుందర్రాజు, ఎంపీడీవో సిహెచ్ ఉమామహేశ్వరరావు, వ్యవసాయ సలహా మండల చైర్మన్ గొలగాని సత్యనారాయణ, ఎంపీపీ వీరవల్లి దుర్గా భవాని, సూకల కనకారావు, సీహెచ్ సత్యనారాయణ మూర్తి, పోలిశెట్టి సత్యనారాయణ, నాగరాజు శ్రీనివాసరాజు, గెద్దం భాస్కరరావు, దాసరి మాణిక్యాలరావు, ఏ.గీతాదేవి తదితరులు పాల్గొన్నారు.



ఉండిలో వలంటీర్లను సత్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ తదితరులు

వలంటీర్ వ్యవస్థ అద్భుతం

ఉండి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు చేసిన మంచిని చెప్పి వారి ఆశీస్సులను మళ్ళీ కోరదామని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. శుక్రవారం ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డులో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉండి, అర్తమూరు, చెరుకువాడ, కలిసిపూడి, పెదపుల్లేరు గ్రామాలకు చెందిన వలంటీర్‌లను సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పాలనకు వలంటీర్‌లు వారధులని అన్నారు. వారిని సత్కరించుకోవడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా వలంటీర్లు చేస్తున్న కృషి గొప్పదన్నారు. ప్రతిపక్షాలు రాష్ట్రంలో జరుగుతున్న మంచిని కప్పిపుచ్చాలని అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయన్నారు. దానిని తిప్పికొట్టేలా వలంటీర్లు ప్రజలకు జరుగుతున్న మంచిని వారికి అందుతున్న సంక్షేమాన్ని వివరించి చెప్పాలన్నారు. టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా సొంతవారికి మాత్రమే పథకాలు అందించేవారన్నారు. ఈ ప్రభుత్వంలో అలాంటి అవినీతి జరగకుండా ఉండేలా వలంటీర్‌ల వ్యవస్థను రూపొందించి ప్రతీ 50 గృహాలకు వలంటీర్‌లను నియమించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే పథకాలు జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా వస్తున్నాయని వలంటీర్‌లు తెలియచేయాలన్నారు. చంద్రబాబు వస్తే సంక్షేమ పథకాలు తొలగిస్తానని బహిరంగంగానే చెబుతున్నారని దీనిని ప్రజలకు తెలియచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జడ్పీటీసీ రణస్థుల కనకదుర్గ మహంకాళి, సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, రణస్థుల మహంకాళి, ఎంపీటీసీలు గిరడ రమణ, దంగేటి రామలింగేశ్వరరావు, సర్పంచ్‌లు కొండవేటి సాంబశివరావు, కమతం బెనర్జీ, గ్రీవెన్స్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కరిమెరక చంద్రరావు, గలావిల్లి ధనుంజయ, బడుగు బాలాజీ, కరిమెరక శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రెండు పూటల మస్టర్ రద్దుచేయాలి

వీరవాసరం: ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచే ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా రెండు పూటల మస్టర్ విధానాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జుత్తుగ నరసింహమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం వీరవాసరం మండలం పెర్కిపాలెం ఉపాధి హామీ కూలీల పని ప్రాంతంలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీకి బడ్జెట్‌లో కోత పెట్టారన్నారు. అంత ప్రాధాన్యత కలిగిన చట్టానికి నిధులు తగ్గించడం సిగ్గుచేటు అన్నారు.

28న వైద్య శిబిరం

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలోని మెంటే వారి తోటలోని సుందరయ్య భవనంలో ఈ నెల 28న పక్షవాతం, ఫిట్స్ బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని అవసరమైనవారు వినియోగించుకోవాలని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సేవా కేంద్రానికి చెందిన వి.రాధాకృష్ణ, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు కోరారు. అందరికీ వైద్య సహాయం అందించాలన్న ఆలోచనతో అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడకు చెందిన డాక్టర్ డి.సందీప్ వర్మ తదితరులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారన్నారు. శిబిరానికి వచ్చేవారు ముందురోజు బీపీ, సుగర్ పరీక్షలను బయట చేయించుకుని ఆ రిపోర్టులు తీసుకొని మెడికల్ క్యాంపునకు రావాలన్నారు. పాత రిపోర్టులు, వాడే మందులు కూడా తీసుకు రావాలన్నారు. క్యాంపు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేయాలి



వ్యవసాయాధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి భీమవరం: రైతుల శ్రేయస్సు ధ్యేయంగా వ్యవసాయ అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సూచించారు. భీమవరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాత్రి వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు సాగులో మెలకువలు రైతులకు సూచించాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనాలు విషయంలో రైతులకు మరింత మేలు జరిగేలా, నాణ్యత గల ఎరువులను, విత్తనాలను సరఫరా చేయాలని సూచించారు. వచ్చే నెలలో పంట కాలువలు వదిలిన వెంటనే సకాలంలో రైతులు ఖరీఫ్ సాగు ప్రారంభించేలా రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఏడి నారాయణరావు, ఏవో శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి

రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని దీనిలో భాగంగానే రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్లు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం వద్ద భీమవరం మండలం, పట్టణ పరిధిలోని రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న 10 పవర్ టిల్లర్స్, ట్రాక్టర్‌ను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం వ్యవసాయం దండగంటూ రైతులను చిన్నచూపు చూస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు అండగా నిలవడమేగాక సార్వా సాగుకు ముందస్తుగా రైతు భరోసా పథకంలో రూ.7,500 రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. యాంత్రీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న 10 పవర్ టిల్లర్స్, ట్రాక్టర్‌కు సంబంధించి సుమారు రూ.10 లక్షలు ప్రభుత్వం సబ్సిడీగా అందించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, వైఎస్సార్‌సీపీ నాయకులు తోట భోగయ్య, కొట్టు కుటుంబరావు, పేరిచర్ల సత్యనారాయణరాజు, చినమిల్లి నాగన్న, నల్లం రాంబాబు, గాదిరాజు తాతారాజు, తిరుమాని ధనుంజయ, నామన మహేష్, గంటా సుందరకుమార్, చెల్లబోయిన సూర్యప్రకాష్, వ్యవసాయశాఖ ఏడీఏ వి నారాయణరావు, ఏవో నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో సకల సౌకర్యాలు



వేంపాడులో జగనన్న కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభిస్తున్న పీవీఎల్

కాళ్ల: ముఖ్యమంత్రి పేదలకు ఇస్తున్న జగనన్న కాలనీలలో సకల సౌకర్యాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. వేంపాడులో జగనన్న కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ పనులను పీవీఎల్ నరసింహారాజు చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎంతో సాయం చేస్తున్నారని అన్నారు. గత టీడీపీ పాలనలో సెంటు భూమి కూడా ఇవ్వని తెలుగుదేశం నాయకులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరువాత పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వేంపాడులో సుమారు 51 స్థలాలు జగనన్న కాలనీలో ఇవ్వగా సుమారు 30 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయని.. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈ.పద్మావతి, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, మాజీ సర్పంచ్ వీరమల్లు బోసు, వేగేశ్న సుమన్, వీరమల్లు చిన్న గంగయ్య, దాసరి సత్యనారాయణ, ఎం.చిన్న గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తుది దశకు సచివాలయాల నిర్మాణం



గూట్లపాడులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సచివాలయం



అనాకోడేరులో పూర్తయిన సచివాలయం

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని గూట్లపాడు, అనాకోడేరు గ్రామాలలో సచివాలయాలు తుది దశకు చేరుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాలలో సచివాలయాలు పూర్తవడంతో సచివాలయ ఉద్యోగులు గ్రామస్తులకు సేవలందిస్తున్నారు. అనాకోడేరు, గూట్లపాడు గ్రామాలలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయాలు తుది చేరుకోవడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారు.

100 పడకల ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలి



భీమవరం ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: భీమవరం పట్టణంలో ఈఎస్ఐ 100 పడకల హాస్పిటల్ నిర్మించి వివిధ పరిశ్రమలు, షాపుల్లో పనిచేస్తున్న కార్మికులను ఈఎస్ఐలో నమోదు చేయించాలని సీఐటీయు ఆధ్వర్యంలో శుక్రవారం భీమవరం ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయు పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు మాట్లాడుతూ భీమవరం చుట్టుపక్కల పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతూ జిల్లా కేంద్రంగా ఉన్నందున వంద పడకల ఆసుపత్రి ఎంతో అవసరమన్నారు. కార్మికుల జీతాల నుంచి పెద్ద మొత్తంలో ఈఎస్ఐ కార్పొరేషన్ చెల్లిస్తున్నా కార్మికులకు సరైన వైద్య సౌకర్యం అందట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న సమస్యలకు సైతం రాజమహేంద్రవరం లేకుంటే విజయవాడ పంపుతున్నందున కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. అనంతరం వినతి పత్రం అందించారు. ధర్నాలో సీఐటీయు జిల్లా నాయకులు ఎం.అంజనేయులు, ఇంజేటి శ్రీను, కలిపిండి సత్యనారాయణ, కె.గోపాల్‌రాజు, బంగారు వరలక్ష్మి, జి.కనకారావు, మేకల అప్పారావు పాల్గొన్నారు.


మెరుగు పెడతామంటే నమ్మొద్దు

పాలకోడేరు: బంగారం మెరుగు పెడతామంటూ గ్రామాల్లో తిరుగుతోన్న మోసగాళ్లను నమ్మవద్దని ఎస్సై నాళం శ్రీనివాసరావు పేర్కొన్నారు. నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామంలో బంగారం మెరుగు పెడతామని వచ్చి, ఎనిమిది కాసుల బంగారం గాజులు అపహరించుకుపోయారని తెలిపారు. అలాంటివారు ఎవరైనా తారసపడితే తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై హెచ్చరించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ఉండి: ఉండిలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గణపవరం వైపు నుంచి ఉండి వైపుగా ద్విచక్రవాహనంపై వస్తున్న ఓ వ్యక్తిని వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొని కొద్దిదూరం ఈడ్చుకుపోయింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిని ఎన్నార్పీ అగ్రహారానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతుడి వివరాలు, ప్రమాదానికి కారణమైన వాహనం ఆచూకీ వివరాలు తెలుసుకుంటున్నారు.

ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు



గూట్లపాడులో వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థతో ప్రతి ఇంటి ముంగిటకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని సర్పంచ్ ఒడుగు మంగా ముత్యాలరాజు అన్నారు. భీమవరం మండలంలోని గూట్లపాడులో వలంటీర్‌కు వందనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వలంటీర్లను సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా ముత్యాలరాజు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల చుట్టూ లబ్ధిదారులు తిరుగుతూ వారికి ముడుపులు చెల్లిస్తేనే పనులయ్యేవని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి అవినీతి, అక్రమాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటి ముంగిటకే అందించేలా వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. వలంటీర్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు జవ్వాది గణేష్, వీఆర్వో రత్నంరాజు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సన్మానం



కోరుకొల్లులో వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

పాలకోడేరు: వలంటీర్ల వ్యవస్థతో సామాన్య ప్రజలకు ఇంటి ముంగిటకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంతెన యోగేంద్రకుమార్ (బాబు) తెలిపారు. మండలంలోని కోరుకొల్లులో శుక్రవారం కోరుకొల్లు, మైప గ్రామాలకు చెందిన 30 మంది వలంటీర్లను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తంగెళ్ల మంజుల, కోరుకొల్లు ఉపసర్పంచ్ సీహెచ్ ఎస్ రామాంజనేయరాజు, గొట్టుముక్కల తిరుపతిరాజు పాల్గొన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా వలంటీర్ల వ్యవస్థ



అయిభీమవరంలో వలంటీర్లను సత్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు: ప్రతి ఇంటా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా వలంటీర్ల వ్యవస్థ పనిస్తుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. మండలంలోని అయిభీమవరంలో చెరుకుమిల్లి, కుప్పనపూడి, దుంపగడప, అయిభీమవరం సచివాలయాల పరిధిలోని వలంటీర్లను శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. నాలుగేళ్లలో అమలుచేసిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని పేద ప్రజలు ఎంతగానో అభివృద్ధి చెందారని చెప్పారు. నవరత్న పథకాలు ప్రజల జీవన స్థితిగతుల్ని మార్చివేశాయని పీవీఎల్ అన్నారు. వలంటీర్ల వ్యవస్థ కొనసాగించాలన్నా, సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగించాలన్నా మళ్ళీ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన రావాలని పీవీఎల్ పిలుపునిచ్చారు. ప్రతీ వలంటీర్ తన పరిధిలో అమలు జేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. వలంటీర్ వ్యవస్థపై టీడీపీ నాయకులు అవమానకరమైన ఆరోపణలు చేసిన సందర్భాలున్నాయన్నారు. వలంటీర్ల వ్యవస్థను దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు అనుకరిస్తున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కనుమూరి ఆనందవర్మ మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో సంక్షేమ వెలుగుల్ని తీసుకువస్తున్న ఘనత వాలంటీర్లదేనన్నారు.అయిభీమవరం సర్పంచ్ గాలి సామ్రాజ్యం మాట్లాడుతూ నిస్వార్థ సేవలకు నిదర్శనంగా వలంటీర్లు ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో చెరుకుమిల్లి, కుప్పనపూడి సర్పంచ్‌లు నందమూరి ప్రకాశం, ముత్యాల అనురాధ, కేశిరెడ్డి మురళీ, జి.ధనరాజు, మెంటే లక్ష్మణరావు, ఎరిచర్ల సాంబర్లిన్, తస్సేల్ రాజు, కొట్టు మాణిక్యాలరావు, గ్లాడ్‌సన్, పాగొల్లు రాజు, మంతెన సీతారామరాజు(సుకి), సాల్మన్‌రాజు, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీకర్, కమిషనర్ కృష్ణమోహన్, వలంటీర్లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.